# ముసుగు ఉన్నది ఎవరిమీద?

## మీ మీదా? మా మీదా? లేక యూదుల మీదా?

__బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ__

**2.కొరింథీ 3:14-16 మరియు వారి మనస్సులు కఠినములాయెను గనుక నేటివరకును పాతనిబంధన చదువబడునప్పుడు, అది మెస్సీయ నందు కొట్టివేయబడెనని వారికి తేటపరచబడక, ఆ ముసుకే నిలిచియున్నది. 15. నేటి వరకును మోషే గ్రంథము వారు చదువునప్పుడెల్ల ముసుకు వారి హృదయముల మీదనున్నది గాని 16. వారి హృదయము ప్రభువు వైపునకు ఎప్పుడు తిరుగునో అప్పుడు ముసుకు తీసివేయబడును.**

మెస్సీయనందు కొట్టివేయబడినది ఏది? పాతనిబంధన అంటే ఏమిటి?

పాత నిబంధన అంటే ఆదికాండము దగ్గర నుండి మలాఖీ గ్రంధము వరకూనా? కానేకాదు కదా!

పాత రక్త నిబంధన : అదే మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తము ద్వారా పాపములు పోయే పద్ధతి: హెబ్రీ 9:19,20. అది ఒకప్పుడు అమలులో ఉన్నది కాని ఇప్పుడు మెస్సీయ మనకొరకు పస్కా పశువుగా బలి అయ్యాక ఇక ఆ రక్త నిబంధనతో పనిలేకుండా ఇప్పుడు ప్రపంచమంతా మెస్సీయ రక్తము ద్వారా నీతిమంతులముగా తీర్చబడుచున్నాము.

ఇప్పుడు 2.కొరింథీ 3:14-16 ని జాగ్రత్తగా పరిశీలించి చదివితే ముసుగు ఉన్నది మెస్సీయ వైపు తిరిగినవారిమీద కాదు అని తేటతెల్లమవుతుంది. మెస్సీయను నమ్మినవారిమీద ఆ ముసుగు లేదు. మరి ఎవరి మీద ఉన్నది? ఎవరైతే మెస్సీయ వైపు తిరగలేదో (అంటే ఎవరైతే యషువను మెస్సీయగా అంగీకరించకుండా ఉన్నారో అంటే యూదులు) వారి మీద ఆ ముసుగు ఉన్నది.

ఇక్కడ ఇంకొక విషయం కూడా అర్ధం చేసుకోవాలి:

పాత నిబంధన గ్రంధము కేవలం యూదులు మాత్రమే చదువుతున్నారా? లేదే క్రైస్తవులు సహితం చదువుతున్నారు గదా! మరి కొట్టివేయబడినదని చెప్పే వీరు ఎందుకు దానిని చదువుతున్నారు అని అడిగితే, వీరు చాలా విషయాలు చెపుతారు: అందులో

1, దేవుని గూర్చి + మానవ చరిత్రను గూర్చి తెలుసుకోవడానికి

2, అందులోని సంగతులు మనకు దుష్టాంతములుగా ఉన్నాయి వాటిని మనము చదువుకొని బుద్ధిగా నడుచుకోవడానికి అని చెపుతారు. అంతేగాని ముసుగు అని చెప్పరు.

గనుక ముసుగు అనేమాట యూదులకే వర్తిస్తుంది గాని మెస్సీయను నమ్మిన ఏ వ్యక్తికీ వర్తించదు. ఎప్పుడైతే యూదులు మెస్సీయ వైపు తిరుగుతారో అప్పుడు ఆ ముసుగు తీసివేయబడతాది.

**__శనివారం ఆరాధన చేసేవారి మీద ముసుగు ఉందని చెప్పడం అది సాతాను బోధ తప్ప సత్యమైన లేక హిత బోధ కానేకాదు.__**

**Bro. Isaac E. Kusuma., 98493 85038 www.aotle-india.org**

Bro. Isaac E. Kusuma